## 22. ఎందుకు కృపరాదు

**పల్లవి :**

ఎందుకు కృపరాదు శ్రీరామ నే
నేమి జేసితినయ్య శ్రీరామ ॥

**చరణములు :**

1. గతినీవె యనుకొంటి శ్రీరామ నా
వెతమాన్ప గదవయ్య శ్రీరామ ॥ ఎందుకు ॥

2. చేపట్టి రక్షించవేల శ్రీరామ నా
ప్రాపు నీవేనయ్య శ్రీరామ ॥ ఎందుకు ॥

3. అయ్యయ్యో నా నేరమేమి శ్రీరామ నా
కుయ్యాలింపవయ్య శ్రీరామ ॥ ఎందుకు ॥

4. ఇంకా నీ దయ రాకుంటే శ్రీరామ నా
సంకట మెటు దీరు శ్రీరామ ॥ ఎందుకు ॥

5. ఏండ్లు పండ్రెండాయనే శ్రీరామ నీ
కండ్లకు పండుగే శ్రీరామ ॥ ఎందుకు ॥

6. వాసియౌ భద్రాద్రి వాస శ్రీరామ రామ
దాసుని విడువకు శ్రీరామ ॥ ఎందుకు ॥

## 22. ఆనంద భైరవి రాగం - ఆది తాళం (తిస్ర గతి)

22వ మేళకర్త ఖరహరప్రియ జన్యం - సగరిగమపదపస - సనిదపమగరిస

**పల్లవి :**

గా మ ప ద ప మ పమ గ రి నీ । స మ గ రి గ స । ; , గ రి ని ॥
ఎం దు కు . . కృ ప . రా . దు । శ్రీ . రా . మ . । . . నే . . ॥

సా స గా రి గ మ పా ప మ । ప స ని ద ని ప । ; ప మ గ రి ॥
నే మి జే . సి తి న య్యా . । శ్రీ . రా . మ . । . . . . . . ॥ ఎందుకు . . .

**చరణములు :**

1. మ ప సా సా స స గ రి నీ । స మ గ రి సా । ; ; మా ॥
గ తి నీ వే యనుకొం . టి । శ్రీ . రా . మ । . . . నా ॥

ప ప రి స సా స రిస నిదపా ప మ । గ మ ప స ని ద । ద ప ప మ గ రి ॥
వె తమా . న్పు గ ద . వ . . య్యా . । శ్రీ . రా . . . । మ . . . . . . ॥ ఎందుకు . . .

2. ప సా స సా స గ రి నీ ని । స మ గ రి గ స । ; ; మా ॥
చే ప ట్టి ర క్షిం . చవే ల । శ్రీ . రా . మ . । . . . నా ॥

పా ప రి సా రి స ని ద ప మ । గ మ ప స ని ద । ద ప ప మ గ రి ॥
ప్రా పునీ . వే . న . య్యా . । శ్రీ . రా . . . । మ . . . . . . ॥ ఎందుకు . . .

3. మ ప సా సా స గ రి నీ ని । స మ గ రి స ని । ద ని సా మా ॥
అ . య్యయ్యోనా . . నే ర । మే . మి . శ్రీ . । రా . మానా ॥

పా రి స సా రి స ని ద ప మ । గ మ ప స ని ద । ద ప ప మ గ రి ॥
కుయ్యా . లిం ప . వ . య్యా . । శ్రీ . రా . . . । మ . . . . . . ॥ ఎందుకు . . .

4. మ ప సా ; సా గ రి నీ । స మ గ రి స ని । ద ని సా మా ॥
ఇం . తా . నీ దయరా । కుం . టే . శ్రీ . । రా . మ నా ॥

పా రి స స స రి స ని ద ప మ । గ మ ప స ని ద । ద ప ప మ గ రి ॥
సంక టమెటువీ . . . రు . । శ్రీ . రా . . . । మ . . . . . ॥ ఎందుకు . . .

5. మా ప స సా స గ రి నీ , । స మ గ రి గ స । ; , మా , ॥
ఏం డ్లపండ్రెండా. యె నే . । శ్రీ . రా . మ . । . . నీ . ॥

పా ప రి సా స రి స ని ద ప । గ మ ప స ని ద । ద ప ప మ గ రి ॥
కండ్ల కు . పం . డు గే . . । శ్రీ . రా . . . । మ . . . . . ॥ ఎందుకు . . .

6. మా ప సా సా గ రి నీ । సా స సమ గ రి । సా , మా మ ॥
వా సి యౌ భ ద్రా . ద్రి । వా స శ్రీ . రా . । మ . రా మ ॥

పా ప రి సా స రి స ని ద ప । గ మ ప స ని ద । ద ప ప మ గ రి ॥
దా సుని . విడు వ కు . . । శ్రీ . రా . . . । మ . . . . . ॥ ఎందుకు . . .